01 page 3_01 page 3.qxd 02-04-2026 PM 10:54 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
3 ఏప్రిల్ 2026 శుక్రవారం పేజీలు 4

పశువులకు జనరిక్ మందులు

: కర్నూలు సహా ఐదు ప్రాంతాల్లో షాపుల ఏర్పాటుకు ఆదేశాలు

: షీప్ ఫెడరేషన్, సంఘాల ద్వారా నిర్వహణ

కర్నూలు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :

జిల్లాలో పశువులకు అవసరమైన మందులు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి ఐదు ప్రాంతాల్లో జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పొట్టేలు, మేకలు, గొర్రెలు అధికంగా ఉన్న ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని కర్నూలు, ఆదోని, పత్తికొండ, కోడుమూరు, హోలగుంద ప్రాంతాల్లో ఈ దుకాణాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పశు వైద్యశాలల భవనాలు లేదా ప్రభుత్వ స్థలాల్లోనే ఈ అవుట్లెట్లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పశుసంవర్ధక శాఖ జేడీ హేమంత్ కుమార్‌కు అవసరమైన చర్యలు చేపట్టాలని, అలాగే కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు

భవనాల అద్దె ప్రతిపాదనలు, లీజ్ ప్రక్రియలు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. డ్రగ్ కంట్రోల్ విభాగం ద్వారా అవసరమైన లైసెన్సులు జారీ చేయాలని, జిల్లా సహకార శాఖ ద్వారా నాలుగు దుకాణాలు షీప్ సంఘాల ఆధ్వర్యంలో, ఒక దుకాణం స్వయం సహాయక సంఘం ద్వారా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. షీప్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఒక్క దుకాణం ఏర్పాటు ఖర్చు రూ.3.61 లక్షలుగా నిర్ణయించగా, ఇప్పటికే నాలుగు సంఘాలు ముందుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. హోలగుంద ప్రాంతంలో స్వయం సహాయక బృందం ద్వారా దుకాణం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ దుకాణాలకు కేంద్ర ప్రభుత్వ ఆపరేషన్ బ్లూక్ పథకం కింద రూ.1.50 లక్షల సబ్సిడీ లభించనుంది. మిగిలిన దుకాణాలకు ఆంధ్రప్రదేశ్ షీప్ ఫెడరేషన్ కూడా రూ.1.50 లక్షల సబ్సిడీ అందించనుంది. ఈసమావేశంలో పశుసంవర్ధక శాఖ, ఆర్ అండ్ బి, డ్రగ్ కంట్రోల్, సహకార శాఖల అధికారులు మరియు షీప్ డెవలప్మెంట్ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక పరిమళం..
తుంగతీరం..!

- అశేష భక్తజన సందోహం మధ్య శ్రీరామలింగేశ్వర రథోత్సవం..

కందుకూరు(కోసిగి), ఏప్రిల్ 2, ప్రభాతవార్త

పవిత్ర తుంగభద్ర నదీతీరం ఆధ్యాత్మికంగా మారింది..గురువారం సాయంత్రం అశేష జనసందోహం మధ్య శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగ జరిగింది..కనుమలో సూర్య భగవానుడు తలవాల్చుతుండగా భక్తులు జయ జయ ధ్వనులు పలుకుతుండగా పున్నమిలో రథం అత్యంత రమణీయంగా ముందుకు సాగింది.. పండితులు వేద మంత్రాలు పఠిస్తుండగా రథంపైకి...

• వివరాలు 2లో

పర్సెంటేజీ లేకపోతే.. ఫైళ్లు కదలవా..!?

- **డబ్బులుంటే బిల్లులకు గ్రీన్ సిగ్నల్..?**
- **ఫీల్డ్ తనిఖీలు లేకుండానే ఫైళ్లు ముందుకు..?**
- **నాణ్యత లేకున్నా బిల్లులు మంజూరు..**

ఎమ్మిగనూరు మండలంలో తాగునీటి పనుల అమలులో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ (ఆర్‌డబ్ల్యూఎస్)లో పర్సెంటేజ్" వ్యవహారం లేకుండా బిల్లులు కదలడం లేదని గ్రామ నాయకులు, ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో చేపట్టిన తాగునీటి పనులకు సంబంధించిన బిల్లులు సమర్పించినప్పటికీ, ముందుగా నిర్దిష్ట శాతం డబ్బులు ఇవ్వాలని కొందరు అధికారులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పర్సెంటేజ్ ఇవ్వకపోతే ఫైళ్లు పెండింగ్‌లో ఉంచుతూ నెలల తరబడి బిల్లులు విడుదల చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

పర్సెంటేజ్ ఉంటేనే పనులకు గ్రీన్ సిగ్నల్..?

పనుల నాణ్యత, వాస్తవ పరిస్థితులు పక్కనపెట్టి డబ్బులకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పర్సెంటేజ్ ఇచ్చిన వారికి బిల్లులు సులభంగా మంజూరు అవుతుండగా, ఇవ్వని వారికి వివిధ కారణాలు చూపిస్తూ ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, అప్పులు మరియు వడ్డీల భారంతో నలుగుతున్నాయని గ్రామ నాయకులు తెలిపారు. అభివృద్ధి పనులు కూడా నెమ్మదించాయని వారు పేర్కొన్నారు. ఫీల్డ్‌కు వెళ్లకుండానే ఫైళ్లు క్లియర్..? పర్సెంటేజ్ ఇచ్చిన పనుల విషయంలో ఫీల్డ్ స్థాయి తనిఖీలు చేయకుండా ఫైళ్లు ముందుకు కదులుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొలతలు (మెజర్‌మెంట్లు) సరిగా నమోదు చేయకుండానే, వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా బిల్లులు ప్రాసెస్ చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫీల్డ్‌లో పనులు పూర్తిగా జరగకపోయినా, కాగితాలపై పూర్తయినట్లు చూపించి బిల్లులు మంజూరు చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగితాలపైనే తనిఖీలు.. నాణ్యతకు నో ఎంట్రీ..? పని ప్రదేశాలను పరిశీలించాల్సిన అధికారులు కేవలం ఫైళ్లపైనే ఆధారపడి తనిఖీలు పూర్తి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీని వల్ల నాణ్యతలేని పనులు కూడా సరైనవిగా నమోదవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో బోర్‌వెల్స్, పైప్‌లైన్లు, నీటి ట్యాంకులు వంటి పనులు కొద్ది కాలానికే పనికిరాకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులు బహిరంగంగా బయటపడుతున్నాయని గ్రామ నాయకులు పేర్కొన్నారు. "పర్సెంటేజ్ లేకపోతే పని జరగదు" అనే పరిస్థితి నెలకొన్నదని వారు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామ నాయకులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పర్సెంటేజ్ వ్యవహారం, నాణ్యతలేని పనులపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వివరణ: ఈ ఆరోపణలపై ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఇంజినీర్ (డీఈ) విద్యాసాగర్ స్పందిస్తూ, తమ పరిధిలో ఎటువంటి పర్సెంటేజ్ వసూళ్లు జరుగుతున్నాయనే విషయం తనకు తెలియదని తెలిపారు. అలాంటి అంశాలు తమ దృష్టికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫీల్డ్‌లో తనిఖీలు చేసి, కొలతలు సరిచూసిన తర్వాతనే బిల్లులు మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వాస్పత్రుల్లో.. ప్రసవాల్లో టాప్..!

: రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా ప్రథమ స్థానం

: లక్ష్యాన్ని మించి 145 శాతం సాధన

కర్నూలు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల నిర్వహణలో కర్నూలు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. 2025 ఏప్రిల్ నుండి 2026 ఫిబ్రవరి వరకు 11 నెలల కాలానికి 5500 ప్రసవాలు లక్ష్యంగా నిర్ణయించగా, లక్ష్యాన్ని మించి 145 శాతం సాధించి మొత్తం 7982 ప్రసవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో సాధారణ ప్రసవాలు 5881 కాగా, సిజేరియన్ కాన్పులు 2101 జరిగాయని వివరించారు. సిజేరియన్ కాన్పులు 30 శాతం మించకూడదనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ప్రస్తుతం 26 శాతం మాత్రమే సిజేరియన్ కాన్పులు నమోదు కావడం గమనార్హమన్నారు. సాధారణ కాన్పులకు ప్రాధాన్యం ఇచ్చి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని ఎం సి హెచ్ ఆదోని, ఎమ్మిగనూరు ఏరియా హాస్పిటల్, పత్తికొండ, ఆలూరు, కోడుమూరు, వెల్దుర్తి, ఓర్వకల్లు సీహెచ్సీ కేంద్రాల్లో ఈ ప్రసవాలు నిర్వహించబడినట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లా ఏరియా ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ

: రోగులతో ముఖాముఖిగా..
మాట్లాడిన కలెక్టరు

నంద్యాల, ఏప్రిల్ 2,ప్రభాతవార్త ప్రతినిధి :

నంద్యాల జిల్లా ఏరియా సర్వజన ఆసుపత్రిని జిల్లా సర్వోన్నతాధికారి అయిన కలెక్టరు ఆకస్మికంగా తనికీ చేశారు. గురువారము కలెక్టరు రాజకుమారి ప్రభుత్వం ఆసుపత్రిని ఆకస్మికంగా చేక్ చేశారు ఈసందర్భముగా ఆమె ఆసుపత్రిలోనా అత్యవసర విబాగంతో పాటు ఇనపేషెంట్ ఔటొపెషెంట్ (ఓపి) రిజిస్టేషన్ బ్లూక్ మెడికల్ ఎమర్జిన్సీ వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టరు నేరుగా మాట్లాడివారికి అందుతునన వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బమందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబందిత వైద్యులుసిబ్బందిని అదేశించారు. ఆసుపత్రిలో శుభ్రత సమయపాలన సేవల నాణ్యత విషయములో ఎలాంటి నిర్లక్ష్యం

ఉండకూడదని కలెక్టరు స్పష్టంచేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడయు ప్రతి వైద్యుడి బాద్యతఅని సూచించారు. అలాగే రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సేవలను మర్తి మెరుగు పరచాలని అత్యవసర సేవలకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉండేలా చూడాలని సంబందిత అదికారులకు అదేశాలు జారీ చేశారు.

భూసారం పెంచేందుకే ప్రకృతి వ్యవసాయం

: ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుంది

కర్నూలు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :

భూసారాన్ని పెంచడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సహజ వ్యవసాయంపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ఈ సూచనలు చేశారు. రైతులు పీఎండీఎస్ విధానాన్ని, పచ్చి ఎరువుల సాగును విస్తృతంగా అమలు చేయాలని, పిల్లి పెసర, సన్ హెంప్, దైంచా వంటి పంటల వినియోగం ద్వారా నేల సారాన్ని కాపాడాలని సూచించారు. కార్యాలయాలకు పరిమితం కాకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ భూమిలో కూడా మంచి ఆదాయం పొందవచ్చని ఉదాహరణగా ఒక మహిళ కేవలం 50 సెంట్ల భూమిలో నెలకు ..20,000 నుండి ..30,000 వరకు సంపాదిస్తున్నారని తెలిపారు. వలసలు తగ్గించేందుకు ఇటువంటి స్వయం ఉపాధి మార్గాలను ప్రోత్సహించాలన్నారు. రైతుల తలసరి ఆదాయం పెంచే దిశగా వ్యవసాయం, అనుబంధ రంగాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నేల స్వభావం, వాతావరణానికి అనుగుణంగా పంటల ఎంపిక చేయాలని సూచించారు. పత్తి, మల్లె, మామిడి, అరటి, దానిమ్మ వంటి పంటలను ప్రోత్సహిస్తూ ఉద్యానవన సాగును విస్తరించాలని చెప్పారు. మల్లె సాగును ఈ సంవత్సరం 1000 హెక్టార్లకు పెంచే లక్ష్యాన్ని నిర్దేశించారు.

2లో

రమణీయం..
రంగనాథుని రథోత్సవం..!

తర్తూరు(జూపాడుబంగ్లా), ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రఖ్యాతి గడించిన శ్రీ తర్తూరు రంగనాథస్వామి రదజోత్సవం గురువారం సాయంత్రం భక్తజన సందోహం మధ్య అత్యంత రమణీయంగా సాగింది. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల రైతులు ఉదయమే బక్షాల బండ్లతో తర్తూరుకు చేరుకుని వాటిని రదజంపైకి చల్లి మొక్కు తీర్చుకున్నారు. స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు ముగిసిన అనంతరం రంగనాదుడున్ని గర్భగుడి మోసుకుని వచ్చి వల్లకిలో కూర్చుండబెట్టారు. గ్రామ పురవీధుల్లో ఊరేగించి రదజశాల వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ప్రత్యేకంగా పూలతో అలంకరించిన రదజంపై స్వామివారిని ఆసీనులు గావించారు. రదజానికి బలిహోమం చేసి సాష్టాంగ నమస్కార కార్యక్రమాల అనంతరం రదజోత్సవ కార్యక్రమాన్ని ఎంఎల్ఏ గిత్త జయసూర్య, మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డిలు ప్రారంభించారు. రదజశాల నుంచి కాకిలేరు వాగు బ్రిడ్జి వరకు రదజయాత్ర కొనసాగింది. మళ్లీ అక్కడి నుంచి రదజాన్ని యదజాస్థానానికి చేర్చారు. ఎండవేడిమి దెబ్బ రంగనాదజ స్వామి రదజోత్సవంపై ప్రభావం చూపింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్ ఆధ్వర్యంలో సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐలు మల్లికార్జున, మణికంఠ, ఓబులేసు,పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో సివిల్ సప్లైయి డైరెక్టర్ మహేశ్ నాయుడు, దేవాలయ కమిటి చైర్మెన్ మండడి నారాయణరెడ్డి, దొరబాబు రెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, మండడి కరుణాకరెడ్డి, దేవాదాయ శాఖ అధికారి సాయి కృష్ణ, గ్రామ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు..
భూమి పూజ

: రోడ్డు వనులు ప్రారంభించిన టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, రమాకాంత్ రెడ్డి

పెద్దకడబూరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

మండల పరిధిలో కంబలదిన్నె జాలవాడి మీదుగా ఎమ్మిగనూరు వరకు చేపట్టే సిసి రోడ్డు, బీటీ రోడ్డు పనులకు మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి , టిడిపి సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్నలు భూమి పూజ చేశారు స్వయంగా జెసిబి లు నడిపి రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వైసిపి ప్రభుత్వం రోడ్లు వేయకుండా నిర్లక్ష్యం చేసిందని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో దాదాపు 7 కోట్లతో ఎమ్మిగనూరు కంభళదిన్నె రోడ్డు వేయడం జరుగుతుందన్నారు కంబలదిన్నె నుండి జాలవాడి వరకు 2.40 కోట్లతో సీసీ రోడ్డు, జాలవాడి నుండి ఎమ్మిగనూరు వరకు 4.80 కోట్లతో బీట్ రోడ్డు వేయడం జరుగుతుందన్నారు కాంట్రాక్టర్లు నాణ్యతలో రాజీ పడకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జి మల్లికార్జున బాబురావు, మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప, సత్య గౌడ్ క్లస్టర్ ఇంచార్జ్ మురళీకృష్ణ జాలవాడి ముక్కన్న వెంకన్న శీను వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అమరావతి రాజధానికి చట్టబద్ధత

: కర్నూలులో టీడీపీ భారీ బైక్ ర్యాలీ

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని హర్షిస్తూ కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో నగరంలో భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి బురుజు నుండి జిల్లా పార్టీ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ర్యాలీ చేపట్టారు. అనంతరం బాణసంచా కాల్చి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షురాలు ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ.. 2026 మార్చి 28న రాష్ట్ర శాసనసభ చేసిన తీర్మానానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించడం శుభపరిణామమని అన్నారు. ఇందుకోసం కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని కోసం భూములిచ్చిన రైతులు, మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, 1635 రోజుల పాటు వారు చేసిన పోరాటం నేడు ఫలించిందని ఆమె పేర్కొన్నారు. అమరావతిని ఏకైక రాజధానిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని, త్వరలోనే రాష్ట్రపతి ఆమోదం కూడా లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బి. శ్రీకాంత్, రామాంజనేయులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సంజీవలక్ష్మి, జెకియా అన్సారి, లక్ష్మి, మాలతి, హమీద్, రాజశేఖర్, కౌశిక్, నాగేంద్ర, సోమిశెట్టి నవీన్, సోమిశెట్టి

రోడ్డు ప్రమాదంలో..
రైతు మృతి..!

- ముగ్గురు రైతులకు గాయాలు

మంత్రాలయం, ఏప్రిల్ 02, ప్రభాతవార్త;

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన ఓ రైతు గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ముగ్గురు రైతులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన యాకోబు(37) గోపీనాథ్, ప్రభాకర్, ప్రతాప్ అనే నలుగురు రైతులు తాము పండించిన మిరప పంటను విక్రయించేందుకు ఓ టెంపోలో గత రెండు రోజుల క్రితం వెళ్లారు. అదే టెంపోలో తిరిగి

తమ స్వగ్రామానికి వస్తుండగా ఆత్మకూరు సమీపంలోని నల్లమల అడవిలో ఎదురుగా ఓ బియ్యం లారీ వస్తూ టెంపోను బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో యాకోబు అక్కడికక్కడే మృతిచెందగా, మిగిలిన ముగ్గురు రైతులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ రైతులను మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యాకోబు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన రైతుకు భార్య సువర్ణమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

నిఘా నీడలో రక్షక్ పెట్రోల్ పంప్

: 11 అత్యాధునిక కెమెరాలతో పోలీసుల భద్రతా

ఆదోని క్రైమ్ ఏప్రిల్ 2, ప్రభాతవార్త :

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదోని పట్టణంలో భద్రతను పటిష్టం చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం ఆదోని టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్షక్ పెట్రోల్ పంప్ లో రూ. 1.65 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 11 అత్యాధునిక సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు కీలకమని పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని పెట్రోల్ బంకుల యాజమాన్యాలు తప్పనిసరిగా తమ ఆవరణలో అత్యాధునిక నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

తూతూ మంత్రంగా పాసుపుస్తకాలు పంపిణీ..

మహానంది, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజముద్రతో కలిసిన పట్టాదాసు పాసుపుస్తకాల పంపిణీ తూతూ మంత్రంగా సాగింది. మహానంది మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వ అదేశాల మేరకు రైతులకు రాజముద్రతో కలిగిన పాసుపుస్తకాలు గురువారం పంపిణీ చేశారు. రెవిన్యూ అధికారులు ముందస్తు సమాచారం అందించకపోవడంతో సమావేశానికి రైతులు హాజరుకాలేకపోయారు. తిమ్మాపురం రెవిన్యూ పరిధిలో 1720 ఎకరాలపైనే భూవిస్తీర్ణం ఉన్నట్లు తెలుసో్తంది.516మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారుపాసుపుస్తకాలు అందించాలని ఉంది.స్థానికతహాశీల్దార్ రమాదేవి ఆధ్వర్యంలో పాసుపుస్తకాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంపై గ్రామంలో ముందస్తుగా రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడమేమిటో అర్థకం కావడం లేదు. సాయంత్రం మైకు ద్వారా తెలియజేసినట్లు తెలిసింది. బహిరంగంగా పాసు పుస్తకాలు అందజేసే్త తమకేంటి లాభమనుకున్నారో ఏమో మరి ఇలా ముగించేశారు. మొదటి కార్యక్రమం కావడంతో నంద్యాల రెవిన్యూ డివిజన్ అధికారి విశ్వనాథ్ ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చి ఊహించనిస్థాయిలో రైతులు కనిపించక పోవడంతో కాసేపటికి వెనుతిరిగినట్లు సమాచారం. ఆర్ఐ సుబ్బారావు, టీడీపీ మండల అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ మౌలీశ్వర్ రెడ్డి, ఉల్లి మధు, విఆర్ఓలు సురేంద్రనాథ్‌రెడ్డి, చలమయ్యలు పాల్గొన్నారు.

భూసారం పెంచేందుకే ప్రకృతి వ్యవసాయం

(మొదటి పేజీ తరువాయి) : ప్రతి రైతు కనీసం మూడు ఎకరాల్లో నాలుగు రకాల పంటలు సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి మండలంలో హాఫ్ మూన్ మోడళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీవో) సంఖ్యను పెంచి యంత్రాల వినియోగాన్ని విస్తరించాలని ఆదేశించారు. పంటల మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి, ఇతర రాష్ట్రాల్లో మార్కెట్ అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. పోస్ట్‌హార్వెస్ట్ నిర్మాణాలు, రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుతో రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియా వాడకాన్ని పెంచాలని, ప్రతి రైతు కనీసం ఒక పశువునైనా పెంచాలని సూచించారు. పశుసంవర్ధక రంగం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. రైతులకు రుణాలు అందించి పశువుల పంపిణీని విస్తరించాలని అధికారులకు ఆదేశించారు. కొత్త సాంకేతిక పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చి, మెరుగైన విత్తనాలు, బెడ్ సాగు విధానాలు, డ్రోన్ల వినియోగం వంటి అంశాలను ప్రోత్సహించాలని చెప్పారు. వరి సాగును తగ్గించి ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులను దారితీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, న్యాచురల్ ఫార్మింగ్ అధికారి మాధురి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక పరిమళం.. తుంగతీరం..!

(మొదటి పేజీ తరువాయి) : అరటిపండ్లను విసురుతూ భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు.. ముందుగా ఉదయం నుండే పూర్ణహోమం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీస్సులను అందించారు ప్రముఖ పీఠాదిపతులు.. ఈ సందర్భంగా వీర తపస్వీ వీరభద్ర శివాచార్యులు, అభినవ మహంత మహాస్వాములు, మహాస్వాములు ప్రత్యేక హోమాలు నిర్వహించారు.. త్రేతా యుగంలో శ్రీరాముడు ప్రతిష్టించిన శివలింగంకు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించి ప్రత్యేక పల్లకిపై దేవాలయం నుండి తీసుకువచ్చి రథంపై కూర్చోబెట్టారు..అనంతరం పండితులు వేదమంత్రాలు చదువుతుండగా రథంను అశేష భక్త జనులు తాడుతో ముందుకు లాగి తమ భక్తిని చాటుకున్నారు.. సుమారు రెండు వందల మీటర్ల వరకు రథంను లాగి అక్కడే పొలాల్లో వెలసిన శ్రీబసవేశ్వర విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన తరువాత రథంను తిరిగి యదాస్థానంలో చేర్చడంతో ఈ రథోత్సవం ముగిసింది.. ఈ సమయంలో వచ్చిన మహాస్వాములందరిని ప్రత్యేక పూలమాలతో శాలవాలతో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గౌతం బాబు, కార్యదర్శి బెట్టన్నగౌడ్‌లు వారిని ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తరుపున మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పీఠాధిపతులతో ఆశీర్వాదం పొందారు.. **ప్రత్యేక పోలీసుబందోబస్తు:–** తుంగతీరంలో శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవానికి సంబంధించి సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి ప్రత్యేక పోలీసుబందోబస్తును ఏర్పాటు చేసారు..రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రమేష్‌రెడ్డి స్వయానారథోత్సవంలో పాల్గొని బందోబస్తును నిర్వహించారు..

నేటి నుండి ప్రత్యేక అధికారుల పాలన

కోవెలకుంట్ల, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : పల్లెలో సర్పంచుల పాలన నేటితో ముగిసింది. నేటి నుండి ప్రత్యేక అధికారుల పాలన సాగునుంది. పల్లె ప్రగతికి పట్టుకొమ్మలు అలాంటి పల్లెలో నేటి నుండి ప్రజా పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలనకు ప్రభుత్వం శ్రీకారము చుట్టింది.గత 5 సంవత్సరాల పాటు ప్రజలతో మమేకమైన సర్పంచులు కొందరు ప్రజల నుండి బందము విడిపోతున్నదిన బాదను వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారులు పాలనలో తమ గ్రామ పరిస్థితులు ఎలా ఉంటాయోని వారిపాలనో కూడా తమపల్లెలు ప్రగతి పథములో నడువాలని సర్పంచు కోరుతున్నారు.

ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పుట్టిన రోజు సందర్భంగా గురువారం మాజీ కౌన్సిలర్ నంద్యాల పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి ఉశేన్‌బాష ఆధ్వర్యంలో స్థానిక అన్నక్యాంటీన్‌లో పట్టణంలో పేదలకు మూడుపుటల భోజనాన్ని ఉచితంగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నవయసులోనే ప్రజాసేవలోకి ప్రవేశించి ఆమె కృషితో ప్రజల్లో విశేషమైన గుర్తింపు సంపాదించుకున్న నేత ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఆమె నిరంతరం కృషిచేస్తున్నారని ఆయన తెలిపారు. కెవి సుబ్బారెడ్డి కళాశాల అధినేత మల్లేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటి వార్షికోత్సవ వేడుకలకు తరలిరండి

రుద్రవరం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల కేంద్రం నల్లమల అటవీతీర ప్రాంతంలో ప్రకృతి అందాల మధ్య వెలసిన శ్రీదొర్వి చెంచు లక్ష్మీనరసింహస్వామి నాగప్రతిష్ట, ధ్వజప్రతిష్ట ఆలయ జీర్ణోద్దరణ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 4న శనివారం స్వాతి నక్షత్రం రోజు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మండల పరిధిలోని నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని వారు కోరారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ పరాభవ నామ సంవత్సర చైత్ర బహుళ విధియ నాడు స్వాతి నక్షత్రయుక్త శుభముహుర్తాన ఉదయం గణపతి పూజ పుణ్యహవచనం, పంచామృతాభిషేకం, కలశస్థాపన, లోక కళ్యానార్థం, గణపతి, సుదర్శన, మహాలక్ష్మీ హోమాలను శాస్రోక్తంగా నిర్వహించి మహాపూర్ణాహుతి మంగళహారతుల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో భజన బృందాలచే సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేస్తున్న వారికి అల్పాహారం భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులకు పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ

కొత్తపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో భాగంగా పూర్తియిన కొత్తపల్లి మండల పరిధిలోని బట్టువారిపల్లి గ్రామంలో గురువారం తహశీల్దార్ ఉమా రాణి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ చేతుల మీదుగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. భూమి యాజమాన్య హక్కులకు సంబంధించి రైతుల్లో్ ఉన్న సందేహాలను తొలగించే లక్ష్యంతో నూతన పట్టాదారు పుస్తకాల రూపకల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రైతుల నుంచి ఈకెవైసీ ప్రక్రియ పూర్తిచేసి తప్పులు లేవని నిర్ధారణ అయిన తరువాత పాసుబుక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈపంపిణీలో గ్రామంలో 53 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, ఆర్ఐ బాబుమియా, విఆర్ఓ శ్రీనివాసులు, గ్రామనాయకులు స్వామిరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి

కొత్తపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండలని కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ వాహనదారులకు సూచించారు. ఆయన గురువారం కొత్తపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు నడిపే చోధకులు లైసెన్సుతో పాటు అన్నిరకాల దృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమించినా వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సరైన పత్రాలు లేని పలు వాహనదారులకు జరిమాన విధించామన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛరథాలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

కొత్తపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ రథాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మేరి అన్నారు. ఆమె గురువారం కొత్తపల్లి మండలం గోకవరం జడ్పీ పాఠశాలలో జరుగుతున్న పది పరీక్షలను తనిఖీచేశారు. అనంతరం గువ్వలకుంట్ల జడ్పీ హైస్కూల్‌లో స్వచ్ఛ రథం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల తమ వద్ద ఉన్న పాత సామాగ్రిని ఇచ్చి ప్రతిఫలంగా నిత్యావసర సరుకులు పొందవచ్చన్నారు. స్వచ్ఛరథకానికి ప్రజల వద్ద నుండి మంచి స్పందన ఉందన్నారు. గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం తడిచెత్తను, పొడి చెత్తను వేరుచేయడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిప్యూటి ఎంపీడీవో సుబ్బారావు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రత్యేక అధికారుల పాలన

పాములపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవి కాలం ఏప్రిల్ 2 నాటికి ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వం నేటి అధికారుల పాలన కొనసాగించేవిధంగా అదేశాలు జారీచేసింది. అందులో భాగంగా పాములపాడు మండలంలో భానుముక్కల, మద్దూరు గ్రామాలకు ఎంపీడీవో చంద్రశేఖర్, ఇస్కాల, ఎర్రగుడూరు గ్రామాలకు డిప్యూటి ఎంపీడీవో సులోచన, జూటూరు గ్రామానికి డిప్యూటి ఎంపీడీవో తిరుపాలు, భానకచర్ల గ్రామానికి పశువైద్యాధికారి రవిశంకర్, చెలిమిల్ల గ్రామానికి ఏవో మహేశ్వర్‌రెడ్డి, లింగాల, వేంపెంట, తుమ్మలూరులకు ఎంఈవో బాలాజీ నాయక్, మిట్టకందాల గ్రామానికి పశువైద్యాధికారి సాయి లీలా, రుద్రవరం గ్రామానికి పశువైద్యాధికారి భాస్కర్, పాములపాడు, వానాల గ్రామాలకు తహశీల్దార్ సుభద్రమ్మలు ప్రత్యేక అధికారులుగా కొనసాగుతాయని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు.

రాజధాని అమరావతి చట్టబద్ధతపై అధికారులు, టీడీపీ నాయకుల హర్షం

పాములపాడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని ప్రకటించి చట్టబద్ధత చేయడం పట్ల పాములపాడు ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో జయంతి, డిప్యూటి ఎంపీడీవో తిరుపాలు, వివిధశాఖల అధికారులు క్యాండిలైట్లు వెలిగించి రా ్యలీ నిర్వహించారు. అదేవిధంగా నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, సొసైటి చైర్మన్‌లు గోవిందు, నాయకులు పూసల కృష్ణయ్య, మోహన్ గౌడ్ కరీం బాష, లింగాల నాగరాజు తదితరులు కొవ్వొత్తుల ప్రదర్శన చేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన అందించడం చంద్రబాబుతోనే సాధ్యమని ఆంధ్రరాష్ట్రానికి అందరికి అందుబాటులో అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించడం చంద్రబాబు ఘనత అని వారు సంతోషం వ్యక్తం చేశారు.

మృతి చెందిన కుటుంబానికి రూ.50వేలు అందుచేత



డోన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఇటు వలె డోన్ పట్టణంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన మాసం భాష కుటుంబానికి గురువారము మాసంభాష ఇంటిదగ్గరికి వెళ్లి వారి కుటుంబానికి పార్టీ శ్రేయోభిలాషులు ప్రజాసంఘాల నాయకులు సహకారంతో 50వేల రూపాయలు నగదు 100 కేజీల బియ్యం అందజేసినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు అదేవిధంగా మృతి చెందిన కుటుంబానికి ప్రజాసంఘాల నాయకులు పార్టీ శ్రేయోభిలాషులు ముందుకు రావడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఐక్యతతో ఉండడమే మన లక్ష్యం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సుంకయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ పట్టణ కన్వీనర్ మోటార్ రాముడు మండల కార్యదర్శి నారాయణ అబ్బాస్ కోయిలకొండ నాగరాజు మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ మున్ని ఎన్ కె రామ్మోహన్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పృథ్వి కుమార్ సిపిఐ నాయకులు ఎరుకల శేఖర్ సిద్దు దొరపల్లి నాగరాజు పాల్గొన్నారు.

అమరావతి శాశ్వత రాజధాని బిల్లు ఆమోదంతో ప్రజలు, కూటమి శ్రేణుల హర్షం

బేతంచెర్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని అమరావతిని శాశ్వతంగా చేస్తు పెట్టిన బిల్లు లోక్ సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందడంతో గురువారం మండలంలోని ప్రజలు, టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయం నుండి పట్టణ టీడీపీ కన్వీనర్ బుగ్గన ప్రసన్నలక్ష్మీ నాయకుల ఆధ్వర్యంలో పాతబస్టాండ్ వరకు మోటార్‌సైకిల్ ర్యాలీని నిర్వహించి హర్షం వ్యక్తం కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూడు ముక్కలాట పేరుతో ఐదుసంవత్సరాలుగా రాజధానిలేని రాష్ట్రంగా ఉండిపోవాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాని మోదీ, మంత్రి నారా లోకేష్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల కృషితో అమరావతే రాష్ట్రానికి ఏకైక రాజధానిగా బిల్లు ఆమోదం పొందడం హర్షణీయం అన్నారు. పలువురు మహిళలు సైతం వారి ఇళ్లముందు ముగ్గులు వేసి కొవ్వొత్తులను వెలిగించి ఆనందం వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలకు నిలువేత్తు సాక్ష్యంగా నేడు రాజధాని సవరణ బిల్లు ఆమోదం పొందడం హర్షణీయం అన్నారు. అయా కార్య క్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతో తోట వెంకటేశ్వర్‌రెడ్డి

సంజామల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని సంజామల మండలం వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని తోట వెంకటేశ్వర్‌రెడ్డి కలిసి మండలంలోని పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలువడం చాల సంతోషం వ్యక్తపరిచారు.

అమరావతి బిల్లు ఆమోదంతో టీడీపీ తమ్ముళ్ల సంబరాలు

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కారా ్యలయం నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీగా వచ్చి ఆర్టీసి బస్టాండ్ అవరణలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి కేక్ కట్‌చేసి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సూచన మేరకు టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు శివారెడ్డి, అంబటి వివేకానందరెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, జి ఉశేన్‌రెడ్డి, రామదాసు, టి శివనారాయణరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రామసుబ్బయ్య కె వెంకటేశ్వర్‌రావు, బెలుం పోతిరెడ్డి రఘునాథ్‌రెడ్డి, సురేష్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బెలుంలో దిశ ఇన్‌స్పెక్టర్ గౌతమి మహిళలకు అవగాహన సదస్సు

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని బెలుం గ్రామంలో గురువారం నంద్యాల జిల్లా దిశ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గౌతమి మహిళల భద్రత మరియు హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మహిళలకు ప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మహిళలకు సంబంధించిన చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే సమస్యలు, మహిళలపై జరిగే నేరాలు వాటిపై తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసే విధానం వంటి అంశాలపై వివరంగా మహిళలకు తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్లు, ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళ రక్షణ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించారు. మహిళలు ధైర్యంగా వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని పోలీస్‌శాఖ వారికి అండగా ఉంటుందని ఇన్‌స్పెక్టర్ గౌతమి మహిళలకు తెలిపారు. ఎస్ఐ నగినా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షనరల్ సంగం నూతన కమిటీ ఎన్నిక

ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త : ఎమ్మిగనూరు పట్టణంలో పెన్షనరల్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, నూతన కమిటీ ఎన్నికోవడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా పెన్షనరల్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.2026 2029 సం. లకు నూతన కమిటీని కి అధ్యక్షులు ఏపీ వీరన్న, ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు,కోశాధికారి: టీ పూలు కంటయ్య, శ్రీనివాసులు,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నావారికి పూలమాల సత్కరించి స్వీట్స్ తినిపించి అభినందనలు తెలియజేసారు.మాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు, మన సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు పాలొగొన్నారు.

అమరావతి శాశ్వత రాజధానిగా చట్టబద్ధత..

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాయంత్రం 7.00 గంటలకు అమరావతికి ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించిన సందర్భంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి, దీపాలు వెలిగించి ఆనందోత్సాహాలతో వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగ శేషాచల రెడ్డి, ఏవో నాగరాజు, మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ జాకీర్ హుస్సేన్, ఏపీఓ సాయినాథ్ మరియు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అమరావతికి శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించడాన్ని అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర రాజధానిగా అమరావతి చట్టబద్ధత హర్షణీయం

కర్నూలు విద్య, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రాష్ట్రానికి సరైన రాజధాని లేక ప్రజల్లో అనేక సందేహాలు నెలకొన్న పరిస్థితుల్లో రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడం హర్షణీయమని క్లస్టర్‌యూనివర్శిటి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి అన్నారు. గురువారం అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించన నేపథ్యంలో కళాశాల విద్యాశాఖ కమిషనర్ అదేశాల మేరకు వివిధ కార్యక్రమాలను వేడుకగా నిర్వహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సందేశాన్ని వినిపించారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ స్థిరమైన రాజధాని ఉంటే పరిపాలనలో స్పష్టత ఉంటుందని ప్రజలకు ఒక అవగాహన కలుగుతుందని ఇకపై రాష్ట్ర అభివృద్ధికి ఒక దిశా నిర్దేశం జరుగుతుందన్నారు. అధ్యాపకులు డా.కెజి మల్లిఖార్జున మాట్లాడుతూ రాష్ట్రానికి శాశ్వత రాజధాని ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకులు నాగరత్న మాట్లాడుతూ ఎందరో రైతులు తమ విలువైన మూడు పంటలు పండే భూములను రాజధాని కోసం త్యాగం చేశారన్నారు. ఏప్రాంతం రాజధానిగా ఉన్న అన్నిప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హేమంత్, డా.సోమశేఖర్, డా.రోషన్న, డా.మాదన్న, డా.మల్లిఖార్జున, డా.శ్రీనివాస్, డా.వింధ్యవాసినిదేవి, డా.సుజాత, సాజిదా, శశికళ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన పది పరీక్షలు

కొత్తపల్లి, ఏ ప్రిల్ 2,ప్రభాతవార్త: మార్చి 16 నుంచి నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు ఇంగ్లీషు పరీక్షకు విద్యార్థులు హాజరై ప్రశాంతంగా పరీక్షలు రాశారు. కొత్తపల్లి పరీక్ష కేంద్రంలో 158 మంది విద్యార్థులకు 100 శాతం హాజరయ్యారు. గోకవరం పరీక్షా కేంద్రంలో 91 మంది విద్యార్థులకు గాను 86 మంది హాజరుకాగ 5 మంది గైర్హాజరయ్యారు. చీఫ్ ఎగ్జామినర్లు సుబ్బారెడ్డి, వెంకటస్వామిలు పకడ ్బందిగా పరీక్షలు నిర్వహించారు. చివరిరోజు పరీక్షలు పూర్తికాగానే విద్యార్థులు ఆనందంతో బయటకు వచ్చారు.

కమలాపురంలో ఘనంగా హాజరత్ అబ్దుల్ గఫ్ఫార్ షా ఖాద్రి గారి గంధం

బనగానపల్లె, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: వైయస్సార్ కడప జిల్లా కమలాపురం పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ హజరత్ అబ్దుల్ గఫ్ఫార్ షా ఖాద్రి గారి గంధం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా కన్వీనర్ షేక్ ఇస్మాయిల్ ఆహ్వానం మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి దర్గా ను సందర్శించి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. అనంతరం దర్గా పీఠాధిపతి హజరత్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి గారిని, ఉప పీఠాధిపతి దస్తగిరి షా ఖాద్రి గారిని కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, కోనేటి దుర్గాప్రసాద్, కటికవానికుంట మోహన్ రెడ్డి, మమ్మదా, చంద్రమోళి, దేవరకొండ హరి తదితరులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధల మధ్య జరిగిన ఈ గంధం వేడుకలు కమలాపురంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

శ్రీ సద్దలక్ష్మి సమేత కంబగిరి స్వామి కళ్యాణోత్సవం..

బనగానపల్లె, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: అవుకు మండలం జక్కులేరు వాగు ఒడ్డున స్వయంభువుగా వెలసిన శ్రీ సద్దలక్ష్మి సమేత శ్రీ కంబగిరి స్వామి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం తెల్లవారుజామున ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మండపంలో స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నిర్వహించిన గజవాహన సేవ ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం గురువారం తెల్లవారుజామున 2 గంటలకు రాయబార కార్యక్రమం ముగిసిన తరువాత ఆలయ అనువంశిక అర్చకులు ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేద మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి తరపున బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి దంపతులు, స్వామివారి తరపున గూడాల ప్రతాపరెడ్డి, మురళీమోహన్ రెడ్డి దంపతులు పెళ్లిపెద్దలుగా వ్యవహరించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. రమణీయంగా రథోత్సవంఅదే రోజు సాయంత్రం 5 గంటలకు స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణతో రథాన్ని లాగుతూ భక్తి భావంతో పాల్గొన్నారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. తాడిపత్రికి చెందిన వందనా గ్రూప్ డాన్స్ అకాడమీ కళాకారిణుల నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ ఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో, ఉత్సవ కమిటీ సభ్యులు గూడాల బ్రదర్స్ పర్యవేక్షణలో జరిగాయి.భారీ పోలీస్ బందోబస్తు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు బనగానపల్లె సీఐ మంజునాథరెడ్డి పర్యవేక్షణలో బనగానపల్లె, అవుకు, నందివర్గం ఎస్సైలు దుగ్గిరెడ్డి, భూపాలుడు, అశోక్ తదితరులు పోలీస్ సిబ్బందితో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు. భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన ఈ బ్రహ్మోత్సవాలు ప్రాంతీయంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకొని భక్తులను ఆకట్టుకున్నాయి.

ప్రజా విజయం ప్రజా రాజధాని కార్యక్రమం

: ఏపీ మంత్రి నారాలోకేష్ పిలుపు...

వెల్దుర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : ఏపీ మంత్రి నారా లోకేష్ పిలుపుతో మండల కేంద్రంలో గురువారం రాత్రి ప్రజా విజయం ప్రజా రాజధాని కార్యక్రమం ఈఓ లక్ష్మీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్దుర్తి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి ఏవో లలిత హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి పట్టణ పురవీధుల గుండా పాత బస్టాండ్ చేరుకున్నారు. కొవ్వొత్తులను ప్రదర్శించారు. జై ఆంధ్రప్రదేశ్ జై రాజధాని అమరావతి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి,ఎ ఓ లలిత, ఈఓ లక్ష్మినాథ్, సిబ్బంది పాల్గొన్నారు

వెల్దుర్తిలో అనారోగ్యంతో విద్యార్థి మృతి

వెల్దుర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణానికి చెందిన రాజేశ్వరి, రమేష్ ల పెద్ద కుమారుడు వై.జయంత్ శర్మాస్ యుపి స్కూల్ లో 2 వ తరగతి చదువుతున్న విద్యార్థి వై. జయంత్ కు జ్వరం ,వాంతుల కారణంగా గురువారం ఉదయము కర్నూలు ప్రభుత్వాసుపత్రిలోచికిత్స పొందుతూ కోలుకోలేక చనిపోయాడు.మార్చి 31న మంగళవారం సాయంత్రం ఆ విద్యార్థి తల్లిదండ్రులు వెల్దుర్తి లో అడ్మిట్ చేశారు.వెల్దుర్తి సిహెచ్ లో సూపరింటెండెంట్ డాక్టర్ బాల చంద్రారెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులు వ్రాశారు. అయితే విద్యార్థి జయంత్ కు కడుపునొప్పి కూడా ఉందని తెలుసుకొని స్థానికంగా స్కానింగ్ లేకపోవడంతో మెరుగైన వైద్య సేవలు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు వారు బుధవారం 108 అంబులెన్స్‌లో ఆ విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక ఆ విద్యార్థి కన్నుమూశాడు. ఈ అకాల మరణానికి వివరాలు తెలియాల్సి ఉంది.

గ్యాస్ సరఫరాలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



ఆళ్లగడ్డ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ మండల పరిధిలోని గ్యాస్ వినియోగదారులకు అందించే గ్యాస్ సరఫరాలో ఏజెన్సీలు కానీ, డెలివరీ బాయ్స్ కానీ, సిబ్బంది గానీ అధిక ధరలకు ఆశించి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆళ్లగడ్డ మండల తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి హెచ్చరించారు. గురువారం ఆళ్లగడ్డ గ్యాస్ ఏజెన్సీల గోడౌన్లను ఆమె తనిఖీచేశారు. ఈసందర్భంగా ఇండియన్ హెచ్‌పి, భారత్ గ్యాస్ తదితర ఏజెన్సీలలో బిల్లులు పరిశీలించారు. నిలువవున్న బిల్లులకు సంబంధించి గ్యాస్ సిలిండర్లను వెంటనే పంపిణీ చేయాలని అదేశించారు. అనంతరం గ్యాస్ గోడౌన్‌లను తనిఖీచేసి స్టాక్ నిలువలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులు బుకింగ్ చేసుకున్న వరుస క్రమంలో ఏజెన్సీలు గ్యాస్ సప్లయి చేయాలన్నారు. వినియోగదారులు ఇబ్బందులకు గురికాకుండా ఏజెన్సీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏవరైనా బిల్లులు అపి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

ప్రశాంతంగా ముగిసిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలు

కర్నూలు విద్య, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారం జరిగిన ఇంగ్లీషు పరీక్షతో ముగిశాయి. కర్నూలు జిల్లాలో 34,301 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా అందులో 509 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి ఐదు పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు 53 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించగా, సిట్టింగ్ స్క్వాడ్‌లు 13 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారని ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదుకాకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఈసందర్భంతా పది పరీక్షలకు సహకరించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లు, స్క్వాడ్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్స్, పోలీస్‌శాఖ, వైద్యశాఖ, రెవిన్యూశాఖ, పత్రికా ప్రతినిధులకు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అశేష భక్తాదుల మధ్య వీర హనుమాన్ శోభాయాత్ర

– సంప్రదాయం-సంస్కృతి కలయికగా వైభవంగా ఊరేగింపు

హొళగుంద, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం సాయంత్రం నిర్వహించిన వీర హనుమాన్ శోభాయాత్ర అశేష భక్తాదుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. బాలాంజనేయస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర పట్టణ ప్రధాన వీధులగుండా సాగుతూ భక్తి ఉత్సాహంతో నిండిపోయింది. బాలాంజనేయ స్వామి మిత్రమండలి సభ్యులు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో ఊరంతా మార్మోగింది. సంప్రదాయం, సంస్కృతికి ప్రతీకగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శోభాయాత్ర అనంతరం దేవాలయ ప్రాంగణంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఆరుగురు సీఐలు, ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్ఐ దిలీప్‌కుమార్తోట పాటు

సుమారు 60 మంది పోలీసు సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. డ్రోన్ కెమెరాల సాయంతో ఊరేగింపును పర్యవేక్షించారు. మొత్తంగా ఈ వీర హనుమాన్ శోభాయాత్ర భక్తి శ్రద్ధ, ఐక్యతకు ప్రతీకంగా విజయవంతంగా ఘనంగా ముగిసింది.

పెండెకల్లు సర్పంచ్ లీలావతికి ఘన సన్మానం

తుగ్గలి,ఏప్రిల్ 2,ప్రభాతవార్త: మండల పరిదిలోని పెండెకల్లు గ్రామ సర్పంచ్‌గా సేవలందించిన లీలావతి పదవికాలం ముగియడంతో గ్రామప్రజలు దంపతులను ఘనంగా సన్మానించారు. గ్రామ అబివృద్దికి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వైసిపి మండల అధ్యక్షుడు అట్ల గోపాల్‌రెడ్డి, అట్లా బసిరెడ్డి, ఎంపిటిసి రంగన్న, తెలుగుదేశం పార్టీ స్తానిక నాయకుడు మాజీ సర్పంచ్ బర్మా వీరేష్, ఓలప్ప కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని సర్పంచ్‌ను పూలమాలలు, శాలువలతో సత్కరించారు. గ్రామాభివృద్ధి కోసం ఆమె తీసుకున్న చర్యలు ప్రశంసానీయమన్నారు. సర్పంచ్ మాట్లాడుతు తనపై చూపిన ప్రేమాబిమానాలకు ప్రజలకు ధన్యవాధాలు తెలిపారు. దివాకర్‌రెడ్డి, ట్రాక్టర్ రంగన్న పాల్గొన్నారు.

సర్పంచుల స్తానంలో ప్రత్యేక అధికారులు నియామకం

వెలుగోడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రాష్ట్రంలో సర్పంచ్ పదవి కాలం ముగియడంతో జిల్లా ఉన్నతాధికారులు గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి తెలిపారు. వెలుగోడు మేజర్ పంచాయితీ ప్రత్యేక అదికారిగా వ్యవసాయశాఖ అధికారిణి స్వాతి, వేల్పనూరు కు తహసిల్దార్ శ్రీనువాస్‌గౌడ్, రేగడగూడూరు కు డిప్యూటి ఎంపిడివో మురారి, అబ్దుల్లాపురం కు ఆర్‌థబ్ల్యూఎస్ ఏఈ జైపాల్‌రెడ్డి, మోత్కూరు గ్రామానికి ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, బోయరేవులకు డిప్యూటి ఎంపిడివో ఎస్.చాంద్‌బాష, గుంతకందాలకు ఎంఈఓ బి.బ్రహ్మనాయక్, మాధవరం గ్రామానికి పశువైద్యాధికారి కిషోర్‌కుమార్‌రెడ్డి లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లుగా ఆయనే తెలిపారు. నేటి నుంచి అధికారుల పాలనకొనసాగుతుందని తెలిపారు.

కూటమి నాయకుల బైక్ ర్యాలీ

పత్తికొండ,ఏప్రిల్ 2,ప్రభాతవార్త: అమరావతి రాజధానిగా పార్లమెంటులో, రాజ్య సభలో అమోదము పొందినందుకు ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వసతి గృహం నుండి నాలుగు స్థంభాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేశారని, కూటమి ప్రబుత్వం శాశ్వతంగా రాజధాని చేపట్టేందుకు అమరావతిలో కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటులో అమోదం పోందిందని వారు హార్షం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ తిప్పన్న, ప్రమోదుకుమార్, బత్తిన లోక్‌నాథ్, ప్రకాష్, యువత నాయకులు, బ్రహ్మయ్య, గోవర్ధన్‌నాయుడు, రాజశేఖర్, చౌదరి, సుధాకర్ పాల్గొన్నారు.

పదవి విరమణ చేసిన సర్పంచ్‌కు ఘనంగా వీడ్కోలు

వెలుగోడు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త: వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్ విధులు నిర్వహించి నేడు పదవి విరమణ చేసిన సంధర్బంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. గురువారం స్తానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో నరేంద్ర అధ్యక్షతన సర్పంచ్, వార్డు మెంబర్లకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసిపి శ్రీశైలం నియోజకవర్గం శిల్పా భువనేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతు సర్పంచ్‌గా వేల్పుల జయపాల్, వార్డు మెంబర్లు గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. సర్పంచ్ మాట్లాడుతు తనకు సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిషత్తులో గ్రామాభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని సన్మానించారు.

కమనీయం వీరభద్రస్వామి రథోత్సవం

ఆస్పరి,ఏప్రిల్ 2,ప్రభాతవార్త: మండల పరిదిలోని తంగరడోన గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి కాళీకాదేవి రథోత్స వం జనసంధోహం మధ్య కమనీయంగా సాగింది. గురువారం ఉదయం వీరభద్ర స్వామి కాళీకాదేవిల కళ్యాణం నిర్వహించారు.పూజలు రుద్రయ్యస్వామి, సిద్దయ్యస్వామిలు వీరభద్ర స్వామి కాళీకాదేవిలను ప్రత్యేకంగాఅలంకరించి గంగపూజ, ఆకులపూజ,కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహ మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి రథోత్స వాన్ని భక్తుల మధ్య స్వామి ఆలయం నుండి ఈశ్వరస్వామి ఆలయం వరకు లాగి అక్కడ పూజలు చేసి తిరిగి యథాస్థానానికి చేర్చారు. అలాగే మండల పరిదిలోని బసవనూరు గ్రామంలో కొలువైన శ్రీసుంకులమ్మ రథోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం సుంకులమ్మ అవ్వ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచులు శంకరమ్మ, పెద్దిరెడ్డి, ఎంపిటిసిలు నరసన్న, ప్రబావతమ్మ, గ్రామ పెద్దలు రంగన్న, కృష్ణమూర్తి, మునిస్వామి, దస్తగిరి, వెంకటేష్, రంగముని, బసవనూరు హనుమంతురెడ్డి, రసూల్, హసన్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీశివయోగి సిద్దరామేశ్వరస్వామి రథోత్సవం



ఆస్పరి,ఏప్రిల్ 2,ప్రభాతవార్త: మండల పరిదిలోని చిన్నహోతూరు గ్రామంలో వెలుగొందుతున్న శ్రీశివయోగి సిద్దరామేశ్వర స్వామి రథోత్స వాన్ని గురువారం అంగరంగా వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త ఇటినా మంజునాథ్ తెలిపారు. ఉదయం అర్చకులు సిద్దలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి గంగపూజ, ప్రత్యేక పూలతో అలంకిరించి, ఆకు పూజ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహ మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సుంకులమ్మ ఆలయం నుంచి స్వామివారి పాదాలకు పూజలు నిర్వహించి అక్కడి నుండి మేళతాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి పూజలు చేసి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం శ్రీశివయోగి సిదరామేశ్వరస్వామి పార్వతి పరమేశ్వరులను పల్లకిలో కూర్చోబెట్టుకొని గ్రామంలో పల్లకి సేవ నిర్వహించారు. 7.15 సిద్దరామేశ్వరస్వామి, పార్వతిపరమేశ్వరులను రథోత్స వంలో కూర్చోబెట్టి రథాన్ని జనసంధోహం మద్య ఎదురు బసవన్న కట్ట వరకు లాగి తిరిగి యథాస్థానానికి చేర్చారు. రథోత్స వం తిలకించేందుకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డియస్పీ వెంకటరామయ్య పర్యవేక్షణలో పోలీసు భందోబస్తు నిర్వహించారు. సర్పంచ్ హారికృష్ణ, ఎంపిటిసి మౌనిక, వైకాపా మండల కన్వీనర్ బసవరాజు, రిటైర్డ్ విఆర్ఓ వీరభద్రగౌడ్, మాజీ సర్పంచ్ వరదరాజులు, నాయకులు కొంకా మధు, నేటప్ప, మనోహార్, వెంకటేష్, చెన్నంపల్లి తిమ్మప్ప, కురువ మధు పాల్గొన్నారు.

మేజరు గ్రామ సర్పంచ్‌కు సన్మానం..

కోసిగి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : గత ఐదుసంవత్స రాలుగా ఏకదాటి సర్పంచ్‌గా విధులు నిర్వహించి గురువారం పదవి కాలం పూర్తయిన సందర్బంగా సర్పంచ్‌లకు వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం చేసి అధికారులు వీడ్కోలు పలికారు..కోసిగి మేజరు గ్రామ పంచాయతీ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మను డిప్యూటి ఎంపిడివో ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, మార్కెట్ యార్డు చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్యరాజులు స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.. డిప్యూటి ఎంపిడివో ఈశ్వరయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్దికి సర్పంచ్ సహకారం ఎంతో దోహదపడిందని, ఐదు సంవత్స రాలు పాటు సర్పంచ్ పదవిని ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా అయ్యమ్మ సమర్థవంతగా నిర్వహించడం హర్షనీయమన్నారు.. అందరికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు వక్రాణి వెంకటేశ్వర్లు, జ్ఞానేష్, సంజిపోగు రాజేష్, ఉసేని, వందగల్లు నరసింహులు సాతనూరు కోసిగయ్య, కురువ రాముడు, పాల్గొనా న్నరు..

సివిల్ సప్లయ్ హమాలీలకు కూలీ రేట్లు పెంచాలి

ఆదోనిలీగల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; సివిల్ సప్లయ్ హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం కూలీ రేట్లు పెంచాలని సీఐటీయూ పట్టణాధ్యక్షులు పి.ఎస్.గోపాల్, బి.తిప్పన్న, సివిల్ సప్లయ్ హమాలీ మేస్త్రీలు మల్లికార్జున, నారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆదోని పట్టణంలోని ఎంఎల్ఎస్ గోడౌన్ దగ్గర సివిల్ సప్లయ్ హమాలీలు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూలీ రేట్లు వెంటనే పెంచాలన్నారు. హమాలీలందరికీ గతంలో మాదిరిగా వ్యక్తిగత అకౌంట్‌లోకి కూలీ డబ్బులు జమ చేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. హమాలీలందరికీ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలన్నారు.8 గంటలపని విధానాన్ని రద్దు చేసి 12 గంటల వరకు పని చేయించుకునే విధానాన్ని యజమానులకు పారిశ్రామికవేత్తలకు ఉపయోగ పడుతుందని, కార్మికులకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. పాత కార్మిక చట్టాలను అమలు చేసి కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయ్ హమాలీలు అరుణ్, వీరేష్, నరసింహ, ప్రకాష్, ధర్మ, లక్ష్మీనారాయణ, మహాదేవ్, బాలు, రామాంజనేయులు, కె.వీరేష్, ఈరప్ప, అంజినప్ప, భీమ పాల్గొన్నారు.

గడప గడపకు మోడీ జలదార నీటి కష్టాలకు చెక్

నంద్యాల,ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి : దేశ ప్రదాని మోదా కృష్టితో నీటి కష్టాలకు చెక్ పడిందని జిల్లా బిజెపి అద్యక్షులు అబిరుచి మధు అన్నారు. జలజీవన్ మిషన్ పథకములో బాగంగా నంద్యాల జిల్లాలో సాదించిన ప్రగతిని జిల్లా అద్యక్షులు అమిరుచి మధు వివరించారు. మోడి ప్రభుత్వంప్రతిష్టాత్మకముగా చేపట్టిన హర్ ఘర్ జల్ పథకము ద్వారా జిల్లాలో తాగునీటి కష్టాలు తీరుతున్నాయని అయన చెప్పారు. 2026 నాటికి జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు 141064 గృహాలకునూతన కుళాయి వసతిని కల్పించినట్లు అయన స్పష్టంచేశారు. గతంలో తాగునీటి కోసం మహిళలు కిలోమీటర్ల మేర నడవాల్సి వచ్చేదని నేడు ప్రతి గడపకూ స్వచ్ఛమైన జలం చేరుతోందని అబిరుచి మధు కొనియాడారు. లక్ష్యం నెరవేరింది. ప్రతి గ్రామీణ గృహానికి రక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా కేంద్రం నిదులు కేటాయిస్తోంది. జిల్లాలో పురోగతి నంద్యాల గడ గడపకూ స్వచ్ఛమైన నీరు చేరుతోందని ప్రజలు హర్షము వ్యక్తం చేస్తున్నారు. నూతన కుళాయి వసతి పొందిన 1.41లక్షల కుటుంబాలో హర్షాతిరేకలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ప్రతి పేదవాడి సొంతింటి కళ అరోగ్యకరమైన జీవనము కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లాలో మిగిలిన గృహాలకు త్వరలో ఈ వసతి కల్పిస్తామని అబిరుచి మదు స్పష్టం చేశారు.

అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం

గడివేముల, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధతను పార్లమెంట్‌లో ఆమోదం తెలపడం పట్ల గురువారం గడివేముల టీడీపీ మండల నాయకులు, మండల టీడీపీ అధ్యక్షులు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, డబ్ల్యూ 13 చైర్మన్ పంట రామచంద్రారెడ్డి, దుర్వేసి కృష్ణయాదవ్, బూజునూరు గ్రామ టీడీపీ అధ్యక్షులు పంవెంకటరామిరెడ్డి, పంట మద్దిలేటిరెడ్డి తదితరులు హర్ష ం వ్యక్తం చేశారు. బాణసంచా కాలుస్తూ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పార్లమెంటు లో చట్టబద్ధత కల్పిస్తూ ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోరిక నెరవేరిందన్నారు. ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు.

శ్రీశ్రీశ్రీ లింగమ్మవ్వ సన్నిధిలో ఆదోని ఎమ్మెల్యే

ఆదోనిటౌన్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; మండలంలోని మదిరే గ్రామంలో శ్రీశ్రీశ్రీ లింగమ్మవ్వ జాతర సందర్భంగా గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి దర్శించుకున్నారు. అవ్వ వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవ్వవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ శ్రీశ్రీశ్రీ లింగమ్మవ్వ ఆశీస్సులు ఉండాలన్నారు. జాతరను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మదిరే భాస్కర్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏపి రాజధానిగా అమరావతి బిల్లుకు రాజ్యసభ ఆమోదం

పగిడ్యాల, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతి రాజధాని బిల్లుకు రాజ్యసభ అమోదం లభించిందనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో గురువారం సాయంత్రం ముగ్గులు వేయించిన ఎంపిడిఓ జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతి రాజధాని బిల్లుకు లోక్‌సభ ఆమోదం వెనువెంటనే రాజ్యసభ ఆమోదం లభించిందన్నారు.5 కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు దేశమంగా ఏకగ్రీవంగా మద్దతు అభించిందనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, సచివాలయ కార్యాలయ సిబ్బంది, జెడ్పీపాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో కర్ణాటక యువకుడు మృతి

మంత్రాలయం, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో గురువారం ఓ కర్ణాటక యువకుడు మృతిచెందాడు. వివరాలు సేకరించిన పోలీసులు యువకుడి మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు. వివరాల మేరకు.... కర్ణాటక రాష్ట్రం సింధనూరు పట్టణానికి చెందిన చందు(28) అనే యువకుడు గత కొంతకాలంగా మంత్రాలయంలో ఉంటూ రూమ్ బాయ్‌గా పనిచేస్తూ జీవించేవాడు. అయితే రాత్రి సమయంలో అక్కడే మృతిచెందాడు. వివరాలు సేకరించిన మంత్రాలయం పోలీసులు వారి బంధువులకు సమాచారం ఇవ్వడరోఓ వారి అక్క అయిన నాగమ్మకు పోలీసులు మృతదేహాన్ని అప్పగించారు. నాగమ్మ యువకుడి మృతదేహాన్ని తమ ఊరికి తీసుకెళ్లింది.

రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ

మంత్రాలయం, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; మండల పరిధిలోని చిలకలడోణ గ్రామానికి చెందిన రైతులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. తహసీల్దార్ రమాదేవి ఆదేశాల మేరకు రీ-సర్వే డీటీ సరస్వతి చేతులమీదుగా ఈ పుస్తకాలను పంపిణీ చేశారు. డీటీ మాట్లాడుతూ చిలకలడోణ గ్రామంలో భూముల రీ సర్వే పూర్తి కావడంతో ప్రభుత్వం పాసు పుస్తకాలు మంజూరు చేసిందన్నారు. గ్రామంలోని 737 మంది రైతులకు చెందిన సుమారు 2893 ఎకరాల భూములకు సంబంధించి 737 పాసు పుస్తకాలను రైతులకు అందించామన్నారు. కావునా రైతులందరూ పాసు పుస్తకాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు శ్వేత, వన్నూర్‌స్వామి, నాగేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్రంలో రాజధాని బిల్లు అమల్లోకి..

దేవనకొండ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా ఖరారు చేస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ)బిల్లు-2026 ఆమోదం పొందడం నిజంగా చరిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఇది కేవలం ఒక నిర్ణయం మాత్రమే కాదని, ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న అనిశ్చితికి ముగింపు అని చెప్పారు. కోట్లాది మంది ఆంధ్రుల ఆశలకు న్యాయం అమరావతి రైతుల త్యాగాలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపు అని చెప్పారు. రాజధాని కోసం భూములు సమర్పించి, అనేక కష్టాలు భరించిన రైతుల పోరాటానికి ఇది నిజమైన విజయమని, వారి త్యాగం ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ గొప్ప నిర్ణయానికి మార్గం సుగమం చేసి ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలకు, ఇతర రాజకీయ పార్టీల గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా బలుగోట బసవేశ్వరస్వామి రథోత్సవం



హాలహర్వి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; మండల పరిధిలోని విరుపాపురం బలుగోట బసవేశ్వరస్వామి రథోత్సవ ఉత్స వాలు గురువారం ఘనంగా జరిగాయి. ఉత్స వాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నందికోలు, కోలాట, ఖడ్గ ప్రదర్శన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కుంభోత్స వం, మంగళహారతులు తదితర పూజా కార్యక్రమాలు నిర్వమించారు. స్వామివారి ఉత్స వమూర్తులను పల్లకిలో ఊరేగించారు. ఆలయ పూజారులు, గ్రామపెద్దలు మల్లికార్జున, లింగయ్యలు రథోత్స వానికి పూజలు నిర్వమించారు. భక్తులు జయజయ ధ్వనులతో స్వామివారి రథ చక్రాలు ముందుకు కదిలాయి. రథాన్ని ఎదురు బసవన్నగుడి వరకు లాగి అక్కడ బసవన్నకు పూజలు చేసి తిరిగి రథాన్ని యదాస్థానానికి లాగారు. ఉత్స వాలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బారీగా తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మండలకేంద్రమైన హాలహర్విలో గోవిందమ్మ, సిద్ధాపురంలో బంగారమ్మవ్వల రథోత్స వ ఉత్స వాలు ఘనంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు బందోబస్తు నిర్వహించారు.

మద్దికెరలో ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



మద్దికెర, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈఓ రంగస్వామి గురువారం తెలిపారు. కేవీఆర్ జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడానికి ఎస్ఐ హరిత బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు బాగా రాయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

శ్రీ పోతులింగేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఈబీజీ గోవింద్‌గౌడ్

– గ్రామంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు

హొళగుంద, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో శ్రీ పోతులింగేశ్వరస్వామి జాతర సందర్భంగా స్వామివారిని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, టీడీపీ యువ నాయకుడు ఈబీజీ లక్ష్మీనారాయణగౌడ్ పాల్గొన్నారు. ఆలయంలో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ పద్ధతిలో హారతులు, మంగళవాయిద్యాలతో అతిథులను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నాయకులు స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు.

– మండలస్థాయి కబడ్డీ పోటీలు : గజ్జహళ్లి శ్రీ పోతులింగేశ్వరస్వామి జాతర సందర ంగా మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ సందర్శించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు యువతకు మంచి మార్గదర్శకం, కబడ్డీ వంటి ఆటలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెంచుతాయన్నారు. యువత క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. కబడ్డీ పోటీల్లో ఆదోని జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి రూ.15 వేలను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, టీడీపీ యువ నాయకుడు ఈబీజీ లక్ష్మీనారాయణగౌడ్ చేతులమీదుగా అందుకున్నారు. రెండో స్థానంలో గజ్జహళ్లి జట్టు నిలిచి రూ.10 వేల నగదు బహుమతిని టీడీపీ సీనియర్ నాయకులు బాబుసాబ్ అందజేశారు. ప్రతియేటా గ్రామంలో భక్తిశ్రద్ధలతో శ్రీ పోతులింగేశ్వరస్వామి జాతర ఉత్స వాలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు, గజ్జహళ్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అమరావతి రాజధాని ఆమోదం పట్ల బైకు ర్యాలీ

దేవనకొండ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా అమరావతి అని పార్లమెంటులో చట్టబద్ధత ఆమోదం పొందడం పట్ల మండలకేంద్రమైన దేవనకొండలో టీడీపీ మండల కన్వీనర్ విజయ్ భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం టీడీపీ నాయకులు బైకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. బాణసంచా పేల్చి ప్రధాన రహదారుల గుండా బైకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి వల్ల ఈరోజు అమరావతి శాశ్వత రాజధానిగా ప్రకటించబడిందన్నారు. పార్లమెంటులో బిల్లు చట్టబద్ధత కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పి.కోటకొండ గ్రామంలో ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, ఆకుల వీరేష్, రామ్‌దాస్‌గౌడ్, మల్లికార్జున గౌడ్, బడిగింజల రంగన్న, శాంతికుమార్, రాజాసాబ్, చెల్లెలచెలిమల, నేలతలమరి సర్పంచులు నాగరాజుగౌడ్, చిన్న రామప్ప, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దికెరలో సర్పంచ్, వార్డు సభ్యులకు ఘనంగా వీడ్కోలు

మద్దికెర, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెర మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ బండారు సుహాసిని, వార్డు మెంబర్లకు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఈ ఐదు సంవత్స రాల్లో అభివృద్ధి అంటే ఏమిటో చూపించామని సర్పంచ్ అన్నారు. ఉప సర్పంచ్ కవిరెడ్డి కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ ప్రమీలమ్మ, లక్ష్మీనారాయణ, గద్దల వరప్రసాద్, పారా రూతమ్మ, వార్డు సభ్యులతో పాటు డిప్యూటీ ఎంపీడీఓ విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్, పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి సుధాకర్, ఏపీఓ నర్సిరెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సర్పంచులు, వార్డు మెంబర్లు ఐదేళ్లలో అందించిన సేవలను గుర్తు చేస్తూ అభినందించారు. ప్రజా సంక్షేమానికి సర్పంచులు కృషి చేశారని వారి సేవలను కొనియాడారు.

మహిళా సంఘాలకు పెరటి కోళ్ల పెంపకానికి ప్రోత్సాహం

మద్దికెర, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలో గురువారం ఏపీఎం రామాంజనేయులు మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పెరటి కోళ్ల పెంపకాన్ని చేపట్టారు. డీఆర్‌డీఏ ద్వారా అధికారుల ఆదేశాల మేరకు పంపిణణ చేసినట్లు చెప్పారు. కుటుంబ ఆదాయం పెరిగేందుకు ఒక్కొక్క యూనిట్‌కు రూ.4 వేలు ఆరు పెట్ట కోళ్లను, 4 పుంజు కోళ్లను ఇవ్వడం జరిగిందన్నారు. కుటుంబంలో సభ్యులకు 3 నెలలు పెంచుటకు ఒక్క కోడి నుంచి దాదాపు 700 నుంచి రూ.800 వరకు అమ్మినా ఖర్చులు పోనూ ఒక్క దానిపై రూ.350 పోయినా రూ.3 వేల నుంచి రూ.4 వేల దాకా అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గోవిందు, కళావతి, గ్రామ సమైక్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సర్పంచులు, వార్డు మెంబర్ల సేవలు మరువలేనివి

హొళగుంద, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; గత ఐదు సంవత్స రాల నుంచి ఈ రోజు వరకు హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలకు సేవలందించిన సర్పంచు, ఉప సర్పంచు, వార్డు మెంబర్ల సేవలు మరువలేనివని డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, ఈఓ రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. గురువారం హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు, వార్డు మెంబర్ల పదవీ కాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియడంతో ఈఓ రాజశేఖర్‌గౌడ్ అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. సర్పంచ్ చలువాది రంగమ్మ, భర్త ఉలిగప్ప, తనయుడు, చలువాది పంపాపతి, వార్డు సభ్యులకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, ఈఓ రాజశేఖర్‌గౌడ్‌లు మాట్లాడుతూ హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం సర్పంచు, వార్డు మెంబర్లు ఎనలేని కృషి చేశారన్నారు. గ్రామ పంచాయతీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీటి కోసం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారంగా సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. సర్పంచు, వార్డు సభ్యులు చేసిన సేవలను వారు కొనియాడారు. గత ఐదేళ్ల పాలనలో సర్పంచు, వార్డు మెంబర్లు తమ విధులను అంకితభావంతో పనిచేస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందారన్నారు. వార్డుమెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన 10వ తరగతి పరీక్షలు

పగిడ్యాల, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : రాష్ట్ర విద్యాశాఖ 2025 – 2026 విద్యాసంవత్స రానికి నిర్వహించిన 10వతరగతి పబ్లిక్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. 10వ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు మండలంలోని పాత ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో పరీక్షాకేంద్రం, పగిడ్యాల జెడ్పీపాఠశాలలో పరీక్షాకేంద్రం, లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డ్కాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. మార్చి నెల 16వ తేదీన ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 2వ తేదీన గురువారం ప్రశాంతంగా ముగిశాయి. 10వతరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు.10వతరగతి పరీక్షలు బాగా రాశామనీ మంచి మార్కులతో ఉత్తీర్ణతసాధిస్తామనీ హరిణి, గాయిత్రి, రిజ్వాన, దివ్య, శ్రీలత పలువురు విద్యార్థినీ విద్యార్థులు తెలిపారు.

తాకట్టు పెట్టిన బంగారం బాధితులకు అప్పగించిన ఎస్ఐ

:: వార్తా ఎఫెక్ట్ ::

హాలహర్వి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త; మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో అనుమతి లేకుండా గోల్డ్ ఫైనాన్స్ ఇస్తున్న నాగరాజు గూళ్యం గ్రామంలో బేకరి నిర్వహిస్తున్న సంతోష్, వసంత దంపతులు గత మూడేళ్ల క్రితం 5 తులాల బంగారం నగలు రూ.2.80 లక్షలకు తాకట్టు పెట్టారు. గత వారం రోజులుగా సంతోష్, వసంత దంపతులు తాము తాకట్టు పెట్టిన బంగారం ఇవ్వాలని అప్పుల చెల్లిస్తాం... తమ బంగారం నగలు ఇవ్వాలని గోల్డ్ ఫైనాన్స్‌దారుడు నాగరాజును అడిగారు. యితే నాగరాజు మీ బంగారం ఇవ్వను ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దంపతులను బెదిరించాడు. మార్చి 31వ తేదీన గోల్డ్ మాఫియా.... సైబర్ నేరగాళ్లు అనే శీర్షిక వార్త దినపత్రికలో ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు గోల్డ్ ఫైనాన్స్‌దారుడు నాగరాజును అదుపులోకి తీసుకుని విచారించాడు. తాకట్టు పెట్టుకున్న బంగారం స్వాధీనం చేసుకుని సంతోష్, వసంత దంపతులకు ఐదు తులాల బంగారం నగలు అప్పగించాడు. అలా ఆ దంపతులు అప్పుగా తీసుకున్న రూ.2.80 లక్షల నగదును నాగరాజుకు ఇప్పించాడు. బంగారం అప్పగించినందుకు బాధితులు ఎస్ఐ ఈశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా గోల్డ్ ఫైనాన్స్, వడ్డీ వ్యాపారులు చేస్తూ ప్రజలను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రశాంత వాతావరణంలో ముగిసిన పది పరీక్షలు

రుద్రవరం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ప్రశాంతమైన వాతావరణంలో పదవతరగతి పరీక్షలు ముగిశాయని రాష్ట్ర పరీక్షల పరిశీలకులు ఎం అనురాధ అన్నారు. గురువారం మండలంలోని నర్సాపురంలో సెయింట్ థామస్ మార్తోమా ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆమె తనిఖీచేశారు. పరీక్షలు జరుగుతున్న తీరు విద్యార్థులకు కల్పించిన వసతులు ఆమె నిశితంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలో నిబంధనలు పకడ ్బందిగా ఉన్నాయని విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలనిర్వహణలో పారదర్శకతను పాటిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని సిబ్బందిని ఆమె అభినందించారు. ఈమె వెంట పరీక్షల నిర్వహణ అధికారులు చీఫ్ సుబ్బరాయుడు, డిపార్టుమెంటల్ ఆఫీసర్ మస్తాన్, పరీక్షకేంద్రాల అధికారులు, హెల్త్ సిబ్బంది ఉన్నారు. ఈపదవ తరగతి కేంద్రాల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించుకునేలా ఎస్ఐ జయప్ప పోలీస్ బందోబస్తు పకడ ్బందిగా ఏర్పాటు చేశారు.

04 page 3_04 page 3.qxd 02-04-2026 PM 10:55 Page 1

మెనూ పాటించక పోతే సస్పెండు చేయిస్తా..

: మున్సిపల్ హైస్కూలను ఆకస్మికంగా తనిఖీ

నంద్యాల, ఏప్రిల్ 2,ప్రభాతవార్తప్రతినిధి :

నంద్యాల ము న్సిపల్ హైస్కూలను రాష్ట్ర న్యాయ, ముస్లింమైనార్టి శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పట్టణంలోని మున్సుపల్ హైస్కూలును ఆకస్మికంగా తనికీ అక్కడి ఉపాధ్యాయులపై ఆగ్రమమువ్యక్తంచేస్తు మెను పాటించక పోతే సస్పెండు చేయిస్తానని హెచ్చరించారు.గురువారము రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పట్టణంలోని యన్‌జిఒ కాలనీలోని మున్సుల్ హైస్కూలను అకస్మికంగా తనికీ చేశారు. అక్కడ పాఠశాల్లోని సౌకర్యాలు, విద్యార్థులకు ఏర్పాటు చేయు మద్యహ్నా భోజన పథకము అమలు తీరును అయన స్వయంగా పరిశీలించారు. అనంతరము మద్యహ్నా భోజన పథకాన్నిఇ పరిశీలించి అక్కడే బోజనము చేసి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. ఈ రోజు మెనూ ప్రకరాము విద్యార్థులకు గుడ్లు వడ్డించక పోవడాన్ని గమనించిన అయన బోజన నిర్వహకులపై తీవ్రంగా అగ్రహము వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబందన ప్రకారము విద్యార్థులకు పోషకాహారము అందించడములో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాలలోనిమినరల్ వాటరు ద్వారా ఉప్పు నీరు ఉండడముతో విద్యార్థులు తాగడానాకి ఇబ్బందులు పడుతునంనట్లు మంత్రి ఫరూక్ దృష్టికి వచ్చింది. దీనిపై తోణమే చకర్యలు తీసుకోవాలని అదికారులను అదేశించారు. చాలా కాలంగా స్లాప్ లేవల్‌లో అగిపోయిన నిర్మాణ పనుల వల్ల అక్కడ ఉన్న కట్టెలు ఎప్పుడు పడతాయోనిన విద్యార్థులు భయాందోళ వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఈ సమస్యను వెంటనే పరిస్కారించాలని అదికారులకు సూచించారు. పాఠశాల రికార్డులు విద్యార్థులు మరియు సిబ్బందిహాజరు పట్టికలను తనికీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల్లో నెలకొన్న సమస్యలపై మంత్రి ఫరూక్ వెంటనే జిల్లా విద్యాశాఖాదికారి జనార్ధనరెడ్డి తో పోన్‌లో మాట్లాడారుమద్యహ్నా భోజనములో లోపాలు తాగునీరు మరియు భవన నిర్మాణ సమస్యలను వివరించి యుద్ధ ప్రాతిపదికన వీటిన పరిస్కరించాలని అదేశించారు. పాటశాల తనికీ అనంతరము మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్తుల కోసం మెరుగైనపోషఖాహారాన్నిఇ అందిస్తోందిని మెనూ ప్రకారము గుడ్లు ఇవ్వకపోవడముత సరికాదని విద్యార్థులకు పెట్టే భోజనము విషయంలో రాజీ పడే ప్రక్తి లేదన్నారు. నిర్లక్ష్యం వమించే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలో మినరల్ వాటరు ప్లాంటు ఉన్నా విద్యార్తులకు ఉప్పు నీరు రావడముతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని విద్యార్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడముమాబాధ్యయ వెంటనే ఈ సమస్యను పరిస్కారిస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలు విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారకూడనది అగి పోయిన స్లాప్ పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రమాదకరముగా ఉన్న కట్టెలను తొలగించాలిన అదికారులను అదేశించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడముతో పాటు వారికి నాణ్యమైన విద్యా అందేలా చూడాలని జిల్లా విద్యాశాఖాదికారులతో మాట్లాడి పాఠశాలలోని ప్రతి సమస్యను పరిస్కరించేల ఖచర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవం.. అమరావతి

ఆదోని ఏప్రిల్ 02 ప్రభాతవార్త :

ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవం అమరావతి రాజధాని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు అన్నారు గురువారం పార్లమెంటులో అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తించే బిల్లుకు ఆమోదం లభించిన శుభ సందర్భంగా, ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. అమరావతి రాజధానిగా గుర్తింపు పొందడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దారులు తెరుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఈరోజు అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్ ఆమోదించిన చారిత్రాత్మక బిల్లును పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో గర్వకారణం. అమరావతి రాజధాని కోసం ఎన్నో సంవత్సరాలుగా జరిగిన పోరాటానికి ఇది చారిత్రాత్మక విజయంగా నిలిచింది. ఈ గొప్ప నిర్ణయం తీసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన గౌరవ ప్రధానమంత్రి కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అమరావతి కేవలం ఒక రాజధాని మాత్రమే కాదు, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాలకు, పెట్టుబడులకు కొత్త దారులు తెరుస్తుంది. ఆదోని నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాము. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి, ఈ విజయాన్ని ప్రజలందరికీ చేరవేయాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, జిందే శంకర్, ఆదోని పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, రాష్ట్ర బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్ రామంజి, రంగన్న, నీలకంఠప్ప, మల్లికార్జున, శ్రీనివాస్ ఆచారి, జాఫర్, షాదుల్లా, ఐ సి రామకృష్ణ, ఎక్స్ కౌన్సిలర్ బాలాజీ, రాము, నాగరాజ్, హనుమంతు, శ్రీరాములు, రాందాస్, శేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేష్, డిష్ బాషా, నాగరాజ్, అంజనప్ప, రంగన్న, ఈరన్న, సిద్ధప్ప, వలి, రియాజ్, షాది కా బేగం, అంజనమ్మ, కుమారి, ఈరమ్మ, ఈ పాల్గొన్న నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొనడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి

: హర్షం వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

డోన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధత పొందినందుకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం డోన్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ లో బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సంబరాలలో కూటమి ప్రభుత్వంలో ఉండే టిడిపి జనసేన బిజెపి పార్టీలు చెందిన నాయకులు పాల్గొని సంబరాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలి అంటే అది కూటమి ప్రభుత్వాలకి సాధ్యమవుతుందని అదేవిధంగా చట్టబద్ధత తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టిన కూటమి ప్రభుత్వానికి. రాష్ట్ర ప్రజలు మర్చిపోలేని రోజు అని పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాలని ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కటి అమలుపరచడమే కాకుండా దేశంలోనే మోడల్ రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతానని చెప్పిన మాటకు కట్టుబడి రాష్ట్రానికి అమరావతి రాజధానిగా తయారు చేస్తున్న ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు

మీ సేవా కేంద్రాల నిర్వాహకులను హడలెత్తించిన నకిలీ విద్యుత్ ఏఈ

– నా నంబరు మీతో లేకపోవడం ఏంటి నాన్‌సెన్స్

– ముందు డబ్బులు పోన్ చేయండి

నందికొట్కూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:

హాలో మీ సేవా కేంద్రం వారే కదా నేను విద్యుత్ ఏఈని మాట్లాడు తున్నాను. వెంటనే రూ. 3500లు నా నెంబరుకు పోన్ పే చేయండి మీకు తరువాత ఒక మేడం వచ్చి మీ డబ్బు ఇస్తుంది. మీ పేరు ఏమి సార్ అనగా.. ఏంటీ నా నెంబరు మీతో లేకపోవడం ఏంటీ నాన్‌సెన్స్ అంటు హూంకరింపు. ముందు నేను చేసిన నెంబరు అమౌంట్ వేయండి ఆర్డర్. గురువారం పట్టణంలోని మీ సేవా కేంద్రాలకు వరుసగా ఓ వ్యక్తి పోన్ చేసి ఏఈ నంటూ హడలెత్తించారు. మీ సేవా నిర్వాహకులు కొంత మంది విద్యుత్ ఏఈ కదా ఇవ్వక పోతే ఏమైనా సమస్యలు వస్తాయేమోనని డబ్బులు పంపేందుకు సిద్ధపడగా ఈ విషయం ఒకరి నుంచి మరొకరికి అందరు అప్రమత్తం కావడంతో ఇది ఫేక్ అని తెలుసుకొని ఊపిరిపీల్చుకున్నారు. దీనిపై నందికొట్కూరు విద్యుత్ ఏఈ మాట్లాడుతు నేను ఎవరికి ఫోన్ చేయలేదని నేను కొత్తగా ఇక్కడికి వచ్చానని, ఇలాంటి ఫోన్ కాల్స్ పట్ల మీసేవా నిర్వా హకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఈ వివరణ ఇచ్చారు.

గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

– స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు

గడివేముల, ఏప్రిల్ 02, ప్రభాతవార్త;

మండలంలో గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీ కాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గడివేముల, ఎల్.కె.తాండ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓ డి.మహీధర్‌రెడ్డి, బిలకలగూడూరు, కరిమద్దల, దుర్వేసి పంచాయతీలకు ఎంపీడీఓ వాసుదేవగుప్తా, గని, మంచాలకట్ట, కె.బొల్లవరం గ్రామ పంచాయతీలకు తహసీల్దార్ ఎస్.వెంకటరమణ, తిరుపాడు, పెసరవాయి గ్రామ పంచాయతీలకు జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీఓ వై.వీరశేఖర్, బూజనూరు గ్రామ పంచాయతీకి వెటర్నరీ డాక్టర్ కె.సాయిహరిణి, చిందుకూరు గ్రామ పంచాయతీకి ఎంఈఓ పి.సుబ్బరామిరెడ్డి, వండుట్ల గ్రామ పంచాయతీకి ఎంఈఓ–2 రాజేంద్రప్రసాద్, కోరాటమద్ది గ్రామ పంచాయతీకి వెటర్నరీ డాక్టర్ బి.మల్లీశ్వరి, గడిగరేవుల గ్రామ పంచాయతీకి వెటర్నరీ డాక్టర్ ఎం.పావని, కోర్రపోలూరు గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఆఫీసర్ జి.కె.పవన్‌కుమార్‌లను స్పెషల్ ఆఫీసర్‌లుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 3వ తేదీ నుంచి వారు పదవీ బాధ్యతలు చేపడతారని ఎంపీడీఓ కార్యాలయ అధికారులు తెలిపారు.

కఠోర సాధనతోనే ఉత్తమ ఫలితాలు

: జిల్లా స్థాయి శాప్ వాటర్ స్పోర్ట్స్ పోటీలు ప్రారంభం

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

క్రీడాకారులు కఠిన సాధనతోనే విజయాలు సాధించగలరని సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. గార్గేయపురం సిటీ ఫారెస్ట్ సమీపంలోని నాగరవనం చెరువులో జిల్లా స్థాయి శాప్ వాటర్ స్పోర్ట్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూపతిరావు, అవినాష్ గుప్తా, డాక్టర్ రుద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఎన్టీఆర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు.

మంత్రాలయంలో హైవే రోడ్డుకు భూమి పూజ చేసిన శ్రీ మఠం పీఠాధిపతులు

మంత్రాలయం టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా జాతీయ రహదారి పనులకు గురువారం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థ స్వామీజీ, మంత్రాలయం తెదేపా ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన ఇన్చార్జ్ లక్ష్మన్న భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన మంత్రాలయానికి భక్తుల రద్దీ పెరగడంతో మంత్రాలయంలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో జాతీయస్థాయి రహదారి చట్నీహళ్లి మిట్టమీద నుండి కల్లుదేవకుంట వరకు సుమారు 22 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ఈ రెండు వరుసల రహదారి నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు యంత్రాంగం పూర్తి చేస్తుందని వారు తెలిపారు.

అలాగే మొత్తం 4 కిలోమీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పుతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం,49 కోట్లు కేటాయించింది. ఇందులో భూసేకరణ కోసం 22 కోట్లు, రహదారి నిర్మాణానికి 27 కోట్లు వెచ్చిస్తున్నారు. ఈ పనులను సాయినాథ్ కన్‌స్ట్రక్షన్స్ చేపట్టింది అని వారు తెలిపారు. అలాగే రాబోయే 9 నెలల్లోనే ఈ రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు తెలిపారు. అంతేకాకుండా ఈ హైవే రోడ్డు పనులను శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థ స్వామీజీ, మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డ, పరిశీలిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు, స్థానికులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపరిచేలా పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. త్వరలో నిర్వహించబోయే రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాల లోపు రవాణా సౌకర్యం కల్పించేలా పనులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరసింహాచారి, పట్టణ అధ్యక్షుడు వరదరాజు, ఎంపీటీసీ మేకల వెంకటేష్, చావిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నిర్వాహకులు కాంట్రాక్టర్ మహేష్, సైట్ ఇంజనీర్ రాజేష్ రెడ్డి, సర్వేయర్ వీరసేన ప్రస్తుతం హైవే రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

పంటల ఎంపిక వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన

నంద్యాల, ఏప్రిల్ 2ప్రభాతవార్తప్రతినిధి :

జిల్లాలో ఉద్యాన పంటలను విస్తృతంగా పెంపొందించడము ద్వారా స్థూలదేశీయోత్పత్తినిపెంచే అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టరు రాజకుమారి తెలిపారు.నంద్యాల పట్టణంలోని పద్మావతి నగరులో ఉన్న బి9 గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ట్రెనింగ్‌న అప్ ట్రెనర్స్ కన్వర్డెవ్స్ విభాగాల సమన్వయ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరు గురువారము ప్రారంభించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ వాతావరణ మార్పులప్రభావముతో ఇప్పటికే జిల్లాలో అదిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని రాబోయో మే, జూన్ నెలల్లో మరింత పెరిగే అవకాశముందని తెలిపారు.ఈ పరిస్థితుల్లో భూమి సారాన్ని కాపాడుకోవడము లాభదాయకమైన పంటల ఎంపిక వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించడము

అవసరమన్నారు.

ఫ్రీ మాన్సున్ డ్రై సోయింగ్ ప్రాముఖ్యం

పిఎండి విదానము ద్వారా భూమిని ఏడాది పొడవునా పంటలతో కప్పి ఉంచవచ్చుని ఇది ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించడములో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. రైతులు ఈ విదాన్ని విస్తృతంగా అనుసరించి అందుబాటులో ఉన్న పియండియస్‌కిట్లను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం=అదనపు అదాయానికి మార్గం

పొలాల గట్లను వెడల్పుగా తయారు చేసి వాటిపై కూరగాయలు అకుకూరలు సాగు చేయడము ద్వారా తక్కువ పెట్టుబడితో అదనపు అదాయము పొందవచ్చుని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడము ద్వారా రైతుల ఖర్చులు తగ్గడముతో పాటు పంటల నాణ్యత మెరుగు పడుతుందని చెప్పారు. భూసార పరీక్షలు ఎరువుల వినియోగంపై దృష్టిజిల్లాలో నైట్రోజన్ లోపము ఉండగా ఫాస్పరస్ అదికముగా ఉండటము జింక్ సల్ఫర్ తక్కువగా ఉండటము గమనార్హమని తెలిపారు. అందువల్ల రైతులు భూసారా పరీక్షలు చేయించుకుని అవసరమైన సోషకాలను గుర్తించి యూరియి డిఏపిపై అదారపడకుండా కాంలప్లెక్సు ఎరువులను వినియోగించాలని సూచించారు.

నీటి వినియోగములో సమర్ధత అవసరము

నీటి లభ్యత పరిమితంగా ఉన్న నేపద్యములో అందుబాటులో ఉన్న నీటిని సమర్ధవంతముగా వినియోగించుకోవాలని అదిక నీరు అవసరమయ్యే వరి సాగు తగించి ఉద్యాన పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ఉద్యాన పంటల విస్తరణలో జిల్లా అదికారులు చురుకుగ్గా పని చేయాలని అదేశించారు. అదికారుల సమన్వయం కీలకంవ్వవసాయ ఉద్యాన డిఅండిఏ తదితర శాఖ అదికారులు సమన్వయంతో పని చేస్తూ రైతులకు సాంకేతిక పరిజ్ఞానము చేరవేయాలని కలెక్టరు సూచించారు. అదికారులు తమ పరిజ్ఞానాన్ని నిరంతరము నవీకరించుకుంటూ రైతుకలు మార్గనిర్దేశం చేయాలని అదేశించారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి ఘనంగా నివాళులు

: విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గౌడ సంఘం నాయకులు

బనగానపల్లె, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఆయన 316వ వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడు – సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ యోధుడు, సామాజిక న్యాయం కోసం పోరాడిన నాయకుడు. ఆయన పేదల, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు. అన్యాయానికి ఎదురు నిలబడి సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడిగా ఆయనకు విశేష గౌరవం ఉంది అని గౌడ సంఘం వారు గుర్తు చేసుకున్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు ఈడిగ వెంకటరమణ గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గౌడ సంఘం సామాజిక ఐక్యత, అభివృద్ధి, హక్కుల సాధన కోసం నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె గౌడ సంఘం అధ్యక్షుడు దేవుడు గౌడ్, జయమధు గౌడ్, బీజేపీ రూరల్ అధ్యక్షుడు హరికృష్ణ గౌడ్, పలుకూరు మాసన్న గౌడ్, సంజీవ్ గౌడ్, విజయ్ గౌడ్, కొండయ్య గౌడ్, సుబ్బారాయుడు గౌడ్, రిషి కుమార్ గౌడ్, నరేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర హీనుడిగా మిగిలిన వైయస్ జగన్ ..!

: టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి

పెద్దకడబూరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

వైసిపి నాయకుడు జగన్ ఆయన ఎంపీలు, ఎమ్మెల్యేలు. అమరావతి రాజధాని కి చట్టబద్ధత కల్పిస్తూ చేస్తున్న తీర్మానానికి ఇటు అసెంబ్లీకు గైరా హాజరై , అటు పార్లమెంటులోనూ వ్యతిరేకించి న వైసిపి ఎంపీలు చరిత్ర హీనులుగా మిగిలిపోయారని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా రాజధాని పేరు తో మూడుముక్కలాటాడారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నర్వ రమకాంత్ రెడ్డి మహిళ జిల్లా అధికార ప్రతినిధి నర్వ శశిరేఖలు విమర్శించారు గురువారం వారు పెద్దకడబూరు లో వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు ఎంత గట్టిగా బుద్ధి చెప్పిన, జగన్ ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని వైసీపీ పార్టీని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ క్షమించరన్నారు ఈరోజు పార్లమెంటులో వైసీపీ తప్ప అన్న పార్టీలు అమరావతి రాజధానికి మద్దతు పలకడం యావత్ దేశ ప్రజలు గమనించారు, రేపు రాజ్యసభలో కూడా తప్పకుండా తీర్మానించబడి,రాష్ట్రపతి చేత ఆమోదించబడుతుంన్నారు దీనికి సహకరించిన అందరికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతామన్నారు సి ఎస్ ఐ చర్చికి 50 వేలు విరాళం..... పెద్దకడబూరు సి ఎస్ ఐ చర్చికి నరవ రమాకాంత్ రెడ్డి 50,000 లు విరాళం ఇచ్చారు గురువారం చర్చి సంఘ పెద్దలు కాలనీ పెద్దలకు 50 వేలు చెక్కున అందించారు మే నెల 5 ,6 తేదీల్లో చర్చి ప్రతిష్ట వేడుకలు ఉన్నందున తన వంతు సహాయంగా చర్చి నిర్మాణ పనులకు 50,000 విరాళం ఇవ్వడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యూత్ మేటి పెద్దలు తదితరులు పాల్గొన్నారు

కర్నూలు జి జి హెచ్‌కార్డియో స్లీవ్ ఏఐ పరీక్షలు విజయవంతం

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

కర్నూలు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో "రిజువెన్ మెడికేర్ సంస్థ అభివృద్ధి చేసిన కార్డియో స్లీవ్ పరికరం పై నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యాలిడేషన్ పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. రాష్ట్రంలో అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మార్గదర్శకత్వంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన "నేషనల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఛాలెంజ్‌లో దేశవ్యాప్తంగా వచ్చిన 300 దరఖాస్తులలో 18 సంస్థలు ఎంపికయ్యాయి. అందులో "రిజువెన్ మెడికేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ఈ పరీక్షలు నిర్వహించే అవకాశం లభించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "కేవలం 30 సెకన్లలోనే గుండె సమస్యలను 93 ఖచ్చితత్వంతో గుర్తించే ఈ పరికరం వైద్య రంగంలో కీలక ముందడుగు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మరియు రిజువెన్ మెడికేర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన రహదారి పనులు

: ప్రమాదాలకు దారి

తుగ్గలి,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:

అధికారుల నిర్లక్ష్యం..కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం వెరసి జొన్నగిరి గ్రామం తుగ్గలి వరకు బెంగుళూరు–మంత్రాలయం ప్రధాన రహదారి మరమ్మత్తు పనులు పూర్తిగా నిలిచి పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండు నెలల క్రితం పత్తికొండ ఎమ్మెల్యే ప్రారంభించిన ఈ పనులు ఇప్పటికి పూర్తికాక పోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. జొన్నగిరి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిమెంట్ కంకరతో లేయర్ వేసినప్పటికి పనులు అక్కడే ఆగిపోయాయి. భారీ వాహనాలు రాకపోకల సమయంలో సిమెంట్‌ధూళీ అధికంగా ఎగిసి పడుతు రహదారి కనిపించకుండా పోవడంతో తరుచు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఈ మార్గం గుండా ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారుతోందని వారు చెబుతున్నారు. రహదారి పనుల్లో నాణ్యత లేకపోవడం, అతుకు పనుల పేరుతో రహదారిపై ఇష్టానుసారంగా త్రవ్వి వదిలివేయడంతో ప్రయాణికులు తీవ్రంగా మండిపడుతున్నారు. సంభంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ లేక పోవడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా తనకు నచ్చినట్లు పనులు చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మేము అనుకుంటే పనులు చేస్తాం లేదంటే చేయం అనే ధోరణిలో కాంట్రాక్టర్ ప్రవర్తిస్తున్నారు అంటూ ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి త్వరగా పనులు పూర్తి చేసి నాణ్యమైన రహదారి ఏర్పాటు చేయాలని వారు కోరారు.

దశల వారి పోరాటాలకు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు నాయక్ మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ ను నియమించాలి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతిలో అమలు చేయాలి ఎంఎన్ఓస్ అదనపు హెచ్ఆర్ఏ మంజూరు చేయాలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎన్ఓ ఎఫ్ఎన్ఓస్ పోస్టులను భర్తీ చేయాలి కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలి వైద్య ఉద్యోగుల 29 డిమాండ్స్ తో దశలవారీగా పోరాటానికి ఏప్రిల్ 8 9 10 11 తేదీల్లో నల్ల బ్యాడ్జితో ఉదయం ఒక గంట ఆస్పత్రి ప్రాంగణంలో గాంధీ విగ్రహం దగ్గర నిరసన ధర్నా కార్యక్రమానికి కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్. డాక్టర్ కే వెంకటేశ్వర్లు ధర్నా నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీఈసి రాష్ట్ర కార్యదర్శి మునప్ప.సురేష్.సుశీలమ్మ. జయలక్ష్మి. మంగమ్మ. రమేష్. నాగరత్న. రాజు. పద్మ. తేజ. తదితరులు పాల్గొన్నారు